విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 28, డిసెంబరు 2023 4 పేజీలు

పేదల ఆరోగ్యసంరక్షణలో పీఎంపీలు పాత్ర అభినందనీయం :చౌకచర్ల భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పేద ప్రజల ఆరోగ్య సంరక్షణలో పీఎంపీల పాత్ర ఎంతో కీలకమని నారాయణ మెడికల్ గ్రూప్ ఇనిస్ట్యూట్ ఏ.జి.యం చౌకచర్ల భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిఎంపి 61 వ వ్యవస్థాపక దినోత్సవం ఎంసీఎస్ కళ్యాణమండపంలో జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణు గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ మెడికల్ గ్రూప్ ఇనిస్ట్యూట్ ఏ.జి.ఎం సి.హెచ్ భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణలో పీఎంపీలు అందిస్తున్న ప్రాథమిక వైద్యం ఎంత అభినందనీయమని, పీఎంపీలు ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన పెంపొందించుకుని, ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించాలని, వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. గత 61 సంవత్సరములుగా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న పీఎంపీలు వ్యవస్థాపక దినోత్సవం ఒక పండుగలాగా జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ముఖ్యంగా ఈ రోజు ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ పోలు బోయిన అశ్విని కుమార్, సాధన ఆర్థోపెడిక్స్ ఫ్యామిలీ హెల్త్ కార్డు సభ్యులకు అందించడం చాలా

2లో

జనవరి 12 తర్వాత పూర్తిస్థాయి ఓటర్ల జాబితా- కలెక్టర్ హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో పెండింగ్‌లో వున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్‌ను 2024 జనవరి, 12వ తేదీ నాటికి పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి పారదర్శకతతో స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఓటరు జాబితా పునశ్చరణ, ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందినరాజకీయపార్టీలప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ సమావేశంనిర్వహించారుఈసందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2023 అక్టోబరు27 నుంచి డిశంబరు 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను 2024 జనవరి12వతేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా కృషిచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గత నెల నవంబర్ మాసంలో 4,5 తేదీల్లో డిసెంబర్ 2, 3 తేదీల్లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ లను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను పూర్తి స్థాయిలో నియమించు కోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు మరోసారి సూచించారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదైవుండాలనే ఉద్దేశ్యంతో భారత ఎఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి వారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తూ వారి వద్ద నుండి చిన్న ఫిర్యాదు అందిన వాటిని పరిశీలించిమార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామన్నారు.జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పక్షాల ప్రతి నిధులు సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో టిడిపి నేత భువనేశ్వర ప్రసాద్, బిఎస్‌పి నేత శ్రీరాం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాల సుధాకర్,ఆం ఆద్మీ పార్టీ ప్రతినిధులు ధరణీ కుమార్ దతరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ కార్డు ప్రభుత్వ లక్ష్యం:మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : ప్రతి పేదవాడి ఇంట్లో ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే రూ. 25 లక్షల వరకు వైద్యానికి భరోసా లభించినట్లేనని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వెంకటాచలం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు, విద్యార్థులకు టాబ్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదవాడికి ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా అనేక వ్యాధులకు ఆపరేషన్లు, చికిత్సలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఐదు లక్షల నుంచి 25 లక్షలకు ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచారని చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు ఇంట్లో ఉంటే పేదవాడి వైద్యానికి భరోసా లభించినట్లేనని, అందుకే నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అర్హులందరికీ అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో తెల్ల కార్డు ఉన్నవారికి మాత్రమే ఆరోగ్యశ్రీ కార్డు అందించే వారిని, ఇప్పుడు తెల్ల కార్డుతో సంబంధం లేకుండా ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డులు అందిస్తున్నట్లు వివరించారు. అలాగే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి విజయవంతంగా రెండో ఏడాది ఎనిమిదో క్లాస్ పిల్లలకు ట్యాబ్ లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులందరూ ఈ ట్యాబ్ లను సద్వినియోగం చేసుకొని డిజిటల్ విద్యా బోధనలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సోమిరెడ్డికి మూడోసారి ఓటమి తథ్యం: కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు : సర్వేపల్లి నియోజకవర్గం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ముచ్చటగా మూడోసారి ఓటమి ఖాయమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అయినా మనుబోలు ఎండిఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుబోలు మండలంలో 152 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు మనుబోలు మండలంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో తాను శాసనసభ్యుడిగా మంత్రిగా చేయగలిగారని చెప్పారు. సోమిరెడ్డి హయాంలో మండలంలో శిలాఫలకాలికే అభివృద్ధి పరిమితమైందని విమర్శించారు. కానీ ఒక్క రూపాయి నిధులు మంజూరు చేశారా అంటూ ఛాలెంజ్ విసిరారు. మనుబోలు మండలంలో 36 వాటర్ ట్యాంకులు నిర్మాణం తమ హయాంలో జరిగిందని తెలిపారు. 2017 తుఫాన్‌లో తెలుగుదేశం ప్రభుత్వం 600 కుటుంబాలకు 25 కేజీలు బియ్యం 2500 కుటుంబాలకు 1000 కేజీల బియ్యం మాత్రమే ఇచ్చారని ఆనాటి జీవో చూపుతూ మీడియాకు వివరించారు. తన హయాంలో సర్వేపల్లి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని తెలిపారు. 2017 తుఫాన్ సమయంలో నష్టపోయిన ఆక్వా రైతులను ఎందుకుఆదుకోలేదని ప్రశ్నించారు. సైదాపురం మైనింగ్ ఉద్యమం సోమిరెడ్డి ఎందుకు కొనసాగించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కంటే తుఫాన్ సమయంలో వైసీపీ ప్రభుత్వం వరద బాధితులను ఆదుకుందని తెలిపారు. అంతేకాకుండా కరోనా సమయంలో రైతన్న కానుక పేరుతో ప్రజలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. తుఫాన్ సమయంలో సోమిరెడ్డి కానరాలేదని విమర్శించారు. ఎన్నికల అప్పుడు శిలాఫలకాలు వేయడం ఇచ్చిన హామీలను విస్మరించడమే తెలుగుదేశం పార్టీ నాయకుల అలవాటుగా మారిందని అన్నారు. రాజకీయాల్లో కిరాయి సోమిరెడ్డిగా పేరు తెచ్చుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. సోమిరెడ్డి ఇలాంటి బలహీనమైన అభ్యర్థి జిల్లాలోని లేడని విమర్శించారు. 2024లో ఆయనకు సర్వేపల్లి టికెట్టు రాకపోవచ్చు అని అన్నారు. తాను మాత్రం సోమిరెడ్డి తన ప్రత్యేక ఉంటే బాగుంటుందని భావిస్తున్నాను అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ ఇంటి పెద్ద బిడ్డగా అభివృద్ధికి పాటుపడతారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో 2024లో మరల వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ పద్మమ్మ మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్, జె సి ఎస్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఆదినారాయణ, ముంగర రవీందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, నరేంద్ర ,గుంజ రమేష్, సుధాకర్ రెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు అన్ని శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో రోగుల ఆకలికేకలు

- నాసిరకం భోజనం తినలేక పస్తులు
- ఇన్ పేషెంట్ రోగులకు బ్రేక్ ఫాస్ట్ క్యాన్సిల్
- గర్భిణీలు, బాలింతలకు అందని పౌష్టికాహారం
- కాన్పులు చేసేందుకు డాక్టర్లే లేరు
- టీడిపి ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలనలో వెల్లడి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో దారుణమైన పరిస్థితులు నెలకొని, పేషెంట్లు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా పరిశీలించారు. జనరల్ వార్డ్, గైనిక్ విభాగాలకు వెళ్లి రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాలు, వసతులు గురించి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లకు బ్రేక్ ఫాస్ట్ అసలు ఇవ్వడం లేదని రోగులు తెలిపారు. బ్రెడ్డు, పాలు కూడా అందించడం లేదన్నారు. 150 మంది వరకు రోగులు ప్రతిరోజు ఉదయాన్నే బయటనుంచి అల్పాహారం తెచ్చుకొని తింటున్నామని, ఆసుపత్రి సిబ్బందిని అడిగితే ఇక్కడింతే అని చెబుతున్నారని వాపోయారు. మధ్యాహ్నం, రాత్రికి సరఫరా చేస్తున్న భోజనం నాసిరకంగా ఉందని, తినలేక పోతున్నామని రోగులు తెలిపారు. అదికూడా ఒకట్రెండు కూరలు మాత్రమే ఇస్తున్నారని, పెరుగు అసలు ఇవ్వడం లేదని చెప్పారు. భోజనం నాణ్యత గురించి అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. గర్భిణీలు, బాలింతలకు ప్రతిరోజు ఇవ్వాల్సిన గుడ్డు, అరటిపండు, చిక్కి పూర్తిగా ఇవ్వడం మానేశారని పలువురు మహిళా రోగులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతలతో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఫుడ్ కాంట్రాక్టర్, సక్రమంగా భోజనం సరఫరా చెయ్యక పోతుంటే, ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన నిలదీశారు. పేదరోగుల పట్ల, గర్భిణీలు, బాలింతల పట్ల వ్యవహరించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. ఫుడ్ కాంట్రాక్టర్ పై ఒకసారి ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేశామని, అయినా వారు పట్టించుకోలేదని సూపరింటెండెంట్ సమాధానమిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ

2లో

కందుకూరులో రోగుల ఆకలికేకలు

(మొదటి పేజీ తరువాయి)

రోగుల పట్ల వైసిపి ప్రభుత్వం ఎంత నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందో కనిపిస్తోందన్నారు. రోగులకు భోజనం సరఫరా చేసేందుకు రోజుకు ఒక్కొక్కరికి ప్రభుత్వం 80 రూపాయలు చెల్లిస్తున్నట్లు చెబుతోందని, అలాంటప్పుడు బ్రేక్ ఫాస్ట్ ఎందుకు పెట్టడం లేదని నాగేశ్వ రరావు ప్రశ్నించారు. భోజనం నాసిరకంగా పెడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టు లో పెట్టాలని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గర్భిణీలు బాలింత లకు పౌష్టికాహారం కోసం అదనంగా 20 రూపాయలు చెల్లిస్తున్నా, వారికి గుడ్డు, అరటిపండు, చిక్కి ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. గైనకాలజీ విభాగానికి సంబంధించి ఆసుపత్రిలో నలుగురు డాక్టర్లకు గాను ఒక్కరు కూడా లేకపోవటాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. కనీసం డిప్యూటేషన్ మీద కూడా డాక్టర్ని నియమించలేదని, ఇక్కడ తమవల్ల కాదంటూ రోగులను ఒంగోలుకు సిఫార్సు చేస్తున్నారని మండిపడ్డారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 500 నుంచి 600 వరకు ఓపిలు వచ్చేవని, ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా 300 కూడా రావడంలేదని విమర్శించారు. గత్యంతరం లేక వైద్య సేవల కోసం రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో ప్రతినెల సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని, నెలకొక సమావేశం పేరుతో హడావుడి చేయడం తప్ప దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదని నాగేశ్వరరావు విమర్శిం చారు. ఆసుపత్రిలో ఇన్ని సమస్యలు ఉంటే ఒక్కటి కూడా పరిష్కారం చేయడం చేతకాదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని పాతిక లక్షలకు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డబ్బాలు కొట్టుకుంటే సరిపోదని, ఆసుపత్రులకు స్వయంగా వెళ్లి రోగులు పడుతున్న బాధలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. రోగులకు సరైన సౌక ర్యాలు కల్పించడంలో ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇక పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు గోచిపాతల మోషే, పొడపాటి మహేష్, షేక్ మున్నా, సవిడి బోయిన వెంకటకృష్ణ, ఇతర నాయకులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

పేదల ఆరోగ్యసంరక్షణలో పీఎంపీలు పాత్ర అభినందనీయం :చౌకచర్ల భాస్కర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సంతోషకరమని తెలియజేశారు. పీఎంపీల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్న డాక్టర్ అశ్విన్ కుమార్ సేవలను ఆయన కొనియాడారు. నారాయణ డెంటల్ కాలేజీ కోఆర్డినేటర్ కొలపర్తి వెంకట సునీల్ కుమార్ మాట్లాడుతూ పిఎంపీలు నీతి, నిజాయితీతో, నిబద్ధతతో సేవలందిస్తే ప్రజలే మంచి వైద్యులుగా గుర్తిస్తారన్నారు. పీఎంపీలు ప్రాథమిక వైద్యానికే పరిమితమై, కష్టతరమైన క్లిష్టతరమైనటువంటి కేసులను దగ్గర్లోని హాస్పిటల్ కి సిఫారసు చేయాలని, ముఖ్యంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, వారిని చైతన్య పరచాలని కోరారు. సాధన ఆర్థోపెడిక్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.అశ్విని కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరములుగా పీఎంపీ అసోసియేషన్ మరియు సభ్యులతో అనుబంధం ఉందన్నారు. ఏదైనా అత్యవసర యాక్సిడెంట్ కేసులు వారి వద్దకు వచ్చినప్పుడు రక్తస్రావం కాకుండా, విరిగిన ఎముకకు ప్రథమచికిత్స చేసి, కార్పొరేట్ హాస్పిటల్ కి పంపిస్తున్నారని, తద్వారా రోగికి సత్వరం వైద్య సేవలు అంది, అంగవైకల్యానికి గురికాకుండా ఉంటున్నారని తెలిపారు. పీఎంపీల కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల సాధన ఆర్థోపెడిక్స్ ఫ్యామిలీ హెల్త్ కార్డుని సభ్యులందరికీ అందజేస్తున్నానన్నారు. ఈ కార్డు రాయితీతో కూడుకున్నటు వంటి వైద్యాన్ని అందించి, ఆర్థిక భారంతగ్గించుటకు దోహద పడుతుందని, 61సంవత్సరాలుగా పీఎంపీ అసోసియేషన్ భారతదేశంలో ఎన్నో ఒడిదుడు కులు ఎదురైనా నిలబడి, దేశ,రాష్ట్ర జిల్లా,గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్య సేవలు అందిం చడంలో అందెవేసినారని ఈ సందర్భంగా ఆయన కొనియాడినారు. పీఎంపీ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్కే భరద్వాజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీఎంపీ సభ్యులు అందరికి సాధన ఆర్థోపెడిక్ ఫ్యామిలీ హెల్త్ కార్డును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. చైతన్య కుమార్ రెడ్డి, డాక్టర్ పి.వినీలరెడ్డి, డాక్టర్ కె. చిరంజీవి, డాక్టర్ పి.శ్రీలత రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, న్యాయ సలహాదారు పి. రమాదేవి, జిల్లా నాయకులు గోరంట్ల శేషయ్య, దేవం కొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని, సిహెచ్.వీరయ్య, యు.రామదాసు, ఎన్.ప్రసాద్, పివి.రమణయ్య, యు.శేఖర్, కే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వేను వినియోగించుకోండి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధి నిర్మూలన కోసం లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వేను ప్రారంభించామని, డిసెంబర్ 27వ తేదీ నుండి జనవరి 12 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని సర్వాయపాలెం వైద్యాధికారులు డాక్టర్ పి.వి.లక్ష్మీ మాధురి, డాక్టర్ పి.ప్రతిమ తెలిపారు. సర్వాయపాలెం పిహెచ్ సి పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

చానేడు ప్రజా దీవెన యాత్రను విజయవంతం చేయండి

భూ సర్వేలో అవకతవకలను సరి చేస్తారా లేదంటే సర్వే ఆపేస్తారా

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో జగనన్న భూ సర్వేలో జరుగుతున్న అవక తకలను సరిచేస్తారా లేదా ఆపేస్తారని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బొబ్బిలి సురేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడితూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో జగనన్న భూ సర్వేలో వైసిపి నాయకులు చేతివాటం కొనసాగుతుంది. అనడానికి నిదర్శనం ఏదైతే మనుబోలు మండలంలో కుడితిపల్లి నందు సర్వేనెంబర్ మూడులో 11 ఎకరాల భూమి శాస్త్రిక భూమి. ఈ భూమికి తూర్పు పొదలకూరు రోడ్డు, దక్షిణం సిజెఏ ప్లాన్స్, పడమర చెరువు, ఉత్తరం చెరువు మరియు స్మశానం కలిగి ఉన్నాయి. అయితే శంకర్ రెడ్డి అనే ఆయన హస్త గతంలో ఈ 11 ఎకరాల భూమిని పెట్టుకొని ఎనిమిది మందికి అగ్రిమెంట్ల రూపంలో అమ్మకం చేయడం జరిగింది. అయితే ఈనెల 14వ తారీకు భూ సర్వేలో భాగంగా ఆ భూమిని కొనుగోలు చేసి మూడు సంవత్సరాల నుంచి సాగుబడి చేసుకుంటున్నటువంటి కంటే సుధాకర్ కు ముందు రత్నమ్మ వీళ్ళు ఇరువురు కూడా సర్వే దగ్గరికి వెళ్లి నిలబడి ఉంటే ఏదైతే చెందిన గుండుబోయిన ప్రసాద్ వైసీపీ నాయకుడు ఆ భూమి నాది అని చెప్పి వాగ్వాదానికి వివాదానికి దిగడం జరిగింది. దీనికి ప్రధాన కారణం కంటే సుధాకర్ గారు అడిగే వివరణ ఒక్కటే భూ సర్వే చేసేటప్పుడు ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉంది. ఎవరు సాగుబడి చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్న తర్వాతే మీరు పట్టాలు మంజూరు చేయాలి. కానీ అధికారం ఉంది కదా అని చెప్పి మీ ఇష్టానుసారంగా మీ వైసీపీ నాయకులకి పంచుకుంటాం అంటే మాత్రం ఎవరు చూస్తూ ఊరుకోరు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి గారు మేము ఒకటే కోరుతున్నాం. మీ నాయకులు, మీ కార్యకర్తలు ఇంతటి అరాచకాలకు పాల్పడుతూ అర్హులైన భూమి మాది అని వినియోగంలో ఉన్న వాళ్ళ నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా జరిగితే జనసేన పార్టీ ఊరుకోదు. మీకు కాలం 60 రోజులే గుర్తుపెట్టుకోండి. ఇకనైనా కళ్ళు తెరిచి భూ సర్వేలో జరుగుతున్న అవకతవకలను సరి చేస్తారా లేదంటే భూ సర్వే ఆపేస్తారా. ఈ కార్యక్రమంలో వీర మహిళ గుమ్మినేని వాణి భవాని వెంకటాచలం మండల సమన్వయకర్త శ్రీహరిస్థానికులు కంటే సుధాకర్ ,సుబ్రహ్మణ్యం, బింకిన సుగుణమ్మ, కంటే శ్రీనివాసులు, దామ వెంకటేశ్వర్లు ,కంటే శారద, కంటే కావ్య ,బింకేన శ్రీనివాసులు, కంటే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించుకోవాలి- ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ

విశాలాంధ్ర - కావలి : మారుతున్న సాంకేతికతను అందిపుచ్చు కుంటూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ విద్యార్థులకు తెలిపారు. బుధవారం కో-ఆపరేటివ్ కాలనీ లోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న బి.కామ్, బిబిఏ విద్యార్థులకు ఏపిఐటిఏ ఆధ్వర్యంలో "ఫైనాన్సియల్ లీటరసీ" అనే అంశం పై వర్చ్యువల్ క్లాస్ ను నిర్వహించారు. రెండు సెషన్లుగా జరిగిన శిక్షణా కార్యక్రమంలో సృజన్, చంద్రశేఖర్ లు విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఉమ మాట్లాడుతూ ఫైనాన్సియల్ లీటరసి పై విద్యార్థులకు వివిధ అంశాల పై అర్ధవంతంగా శిక్షణ ఇచ్చారని, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్రజా దీవెన యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలో జరగనున్న తెలుగుదేశం పార్టీ ప్రజాదీవెన యాత్రను విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈనెల 28 నుంచి 31 వరకు పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఐదు రోజులపాటు పట్టణంలో జరగనున్నందిని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ జిల్లా మండల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు కార్యకర్తలు అభిమానులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు

వైసిపి జిల్లా ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శిగా రావుల నరసింహారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులోని వైయస్సార్ సీపీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ రావుల నరసింహారావు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని కలసి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లా డుతూ నిరంతరం మాకు సహాయ సహకారాలు అందిస్తూ, అన్ని విషయాల్లో మార్గ నిర్దేశకత్వం చేస్తున్న ప్రజానేత ఎమ్మెల్యే మహిధర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామన్నారు . ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న ఎన్నికల్లో ఆయన విజయానికి నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ తోకల కొండయ్య చౌదరి, మైనార్టీ యువజన విభాగం జిల్లా సెక్రటరీ షేక్. మహబూబ్ బాషా , ఆనందపురం మురళి, హరిబాబు, బిసి సెల్ నెల్లూరు జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీ దాసరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ భవనం ప్రారంభం.. నేదురుమల్లి రాపూరు రాక-పాపకన్ను

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వేంకటగిరి నియేజక వర్గ సమన్వయ కర్త నేదురుమ ల్లి రాంకుమార్ రెడ్డి అని రాపూ రు మండల వైఎస్ఆర్సీపి అధ్య క్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జీ లక్ష్మీ నారాయణ రెడ్డిలు తెలియజె సారు.ఈ సందర్భంగావారుతెలి యజెస్తూ రాపూరు మేజర్పంచా యతీ లోని బిట్ 3 సచివాల యం నూతనంగా నిర్మితమైన సచివాలయం ప్రారంభోత్సవం ఈ నెల 29 వతేది శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు తిరు పతి జిల్లా వైఎ స్ఆర్ సిపి అధ్య క్షులు వేంకటగిరి నియేజకవర్గ కన్వీనర్ నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి ప్రా రంభోత్సవ కార్య క్రమంలో పాల్గొంటారని అనంత రం 8 వ తరగతి పిల్లలకు ట్యా బ్స్ పంపిణీ కార్యక్రమం జరుగు నని,అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగన్నన్న ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం,అనంతరం ఇటీవలె నూతనంగా నిర్మించిన నవాబుపేట నుండి సైదాదుపల్లి వరకు వేసిన మెయిన్ రోడ్డు ఓ పెనింగ్ కార్యక్రమం, మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్నాయని. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవల ప్మెంట్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజ కవర్గ సమన్వయకర్త నేదురుమ ల్లి రాంకుమార్ రెడ్డి శాసన మం డలి సభ్యులు మేరిగ మురళీధ ర్ రాపూరు వ్యవసాయమార్కె ట్ కమిటీ మాజీ చైర్మన్ పాపక న్ను మధుసూదన్ రెడ్డి విచ్చే యచున్నారు. కాబట్టి మండ లంలోని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజ లు,అభిమానులు పాల్గొనికార్య క్ర మాన్ని విజయవంతంచేయవ లసిందిగా కోరుచున్నామని వైసి పి రాపూరు మండల అధ్యక్షు లు పానకాన్ని దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జీ దం దొలు నారాయణరెడ్డి తెలియ జెసారు.

ఉర్దూ ప్రాధమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా ఉప తనిఖీ అధికారి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల పరిషత్ ఉర్దూ ప్రాధమిక పాఠశాలను బుధవారంనెల్లూరు జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని అప్డేట్ అవ్వాలని, విద్యార్థుకు నాణ్యమైన విద్య ను అందిచాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. సమ్మేటివ్ పరీక్షలో విద్యార్థులు సాధించిన ప్రగతిని సమీక్షించారు. విద్యార్థుల హాజరుని ప్రతి రోజు సమీక్షించాలని, గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, అమ్మఒడి పథకానికి విద్యార్థుల హాజరు పరిగణలోకి తీసు కుంటారు కాబట్టి ప్రతి ఒక్కరూ దీన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. సమ్మేటివ్ పరీక్ష మార్కులను ఆన్లైన్లోత్వరగాపొందుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేసి కరెక్షన్స్ చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు లెసన్ప్లాన్లు, టీచింగ్ డైరీలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని,పిటిఏ,ఎస్ఎంసి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, పాఠశాలలో విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజన అందించబడుతుందన్నారు. ఆహార పదార్థాల నాణ్యతలో పక్కాగా ఉండాలని సూచించారు.పాఠశాలలో అ వసరమైన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలిచి సంతృప్తి వ్యక్త పరిచారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

మాదిగ ఉపకులలాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర-రాపూరు:మాదిగ మాదిగ ఉపకులలాలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తు జనవరి 20వ తేది వైఎస్ఆర్ కడప జిల్లా మున్సిపల్ గ్రౌండ్లో మాదిగ, మాదిగ ఉపకులలాలతో రాజ కీయ సమన్యాయ సభను నిర్వహిస్తున్నారని,ఏపి ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి వెంకట గిరి నియోజవర్గ ఇన్చార్జి కొండ పురం వెంకటేశ్వర్లు తెలిపారు. రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జనవరి 20వ తేది జరగబోయే సభకు సంబంధించిన కరపత్రాలను ఏపి ఎంఆర్పిఎస్ నాయకులతో కార్యకర్తలతో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొండాపురం మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలనుతర తరాలుకుగా ఓటు బ్యాంకుగా వాడుకుంటూ చివరకు సీట్లు పంపిణి విషయంలో కూడా అన్యాయం చేస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు సమాధానంగా, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 29 ఎస సి అసెంబ్లీ నియోజకవర్గాలు 4 పార్లమెంట్ స్థానాలలో 14 అసెంబ్లీ స్థానాలు, 2 పార్లమెంట్ స్థానాలు ఏ పార్టీ అయితే మాదిగలకు కేటా ఇస్తుందో ఆ పార్టీకే మాదిగల మద్దతు ఉంటుందన్నారు. ముఖ్య మంత్రి సొంత జిల్లాలో భారీ బహిరంగ సభ ఏపి ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ఆధ్యర్యంలో జరుగు తుందన్నారు. ఈ భహిరంగ సభకు వెంకటగిరి నియోజకవర్గం లో ఉండే మాదిగలు,తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు కదిరి వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షు రాలు పచ్చిగల్ల లక్ష్మీ , నాయకులు కదిరి - కృష్ణయ్య, పెనుబర్తి గ్రామ నాయ కులు రమేష్, పచ్చిగల్ల శ్రీనివాసులు మల్లవరం సుబ్బయ్య, తంబులూరు పెంచల నరసయ్య, కదిరిలక్ష్మి,పామ ర్తి విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడి సిబ్బంది సమ్మెకు ఇంటూరి మద్దతు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను జగన్ విస్మరించారు. తెలంగాణలో కంటే ఒక్క రూపాయి అయినా అదనంగా ఇస్తామని చెప్పి, అంగన్వాడి సిబ్బంది చేత ఓట్లు వేయించుకొని మోసం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది ఇంటూరి నాగేశ్వరరావు చంద్రబాబు హయాంలో రెండుసార్లు జీతాలు పెంచారు. 15 రోజులుగా మహిళలు సమ్మె చేస్తుంటే వైసీపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు. అంగన్వాడీ కేంద్రాలకు బిల్లులు సకాలంలో విడుదల చేయకపోతే విధులు ఎలా నిర్వహిస్తారు ? రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కర సేవలకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఉత్తం ప్రదేశ్లోని అయోధ్యలో 1990-92 సంవత్సరాలలో కరసేవలో పాల్గొన్న పలువురిని బుధవారం ఆత్మకూరు పట్టణంలోని పంటవీధి రామమందిరంలో ఘనంగా సన్మానించారు. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, పలు హైందవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో కరసేవలో పాల్గొన్న 30 మందికిపైగా ఆత్మకూరు ప్రాంతానికి చెందిన వారిని ఘనంగా సన్మానించారు. అప్పటి అనుభవాలను కరసేవకులు వివరించారు. అర్చకులు రామయ్య స్వామి, నాగరాజ శర్మ కరసేవకులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, కంది మల్లికార్జున రెడ్డి, విశ్రాంత హెచ్ఎం కేవీ శేషారెడ్డి, శంకర్, భాస్కరెడ్డి, పెళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ 25 లక్షలు చేయడం పేదల వరం : మంత్రి కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు: ఆరోగ్యశ్రీ 25 లక్షల చేయడం పేదలకు వరం అని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మనుబోలు సచివాలయం టు పరిధిలో బుధవారం ట్యాబ్లు ఆరోగ్యశ్రీ కార్డులను మంత్రి కాకాని చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదవాడి ఇంటి ముందుకే వైద్యాన్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రిదని, అలాగే రూ25 లక్షల పరిమితితో నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందించే గొప్ప కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టాలన్నారు.ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి అమలు చేశారని, అమ్మ ఒడి, వాహన మిత్ర, రైతు భరోసా, పొదుపు మహిళల రుణాల మాఫీ, సున్నా వడ్డీ, జగనన్న తోడు, చేయూత, ఈ బీసీ నేస్తం, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ఇలా చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జనవరి నుంచి రూ.3000 పింఛన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎక్కడికి తిరగకుండా లంచాలు ఇవ్వకుండా సంక్షేమ పథకాలు అందించేలా సచివాలయ వ్యవస్థను రూపొందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. గ్రామాలకు సంబంధించి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నట్లు చెప్పారు. మీ కుటుంబాలకు మంచి జరిగి ఉంటే మీ బిడ్డను ఆశీర్వదించండి అని ధైర్యంగా అడిగిన ఏకైక ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, అవసరమైన చోట సైడ్ కాలువలు నిర్మించామని చెప్పారు. సుదీర్ఘకాలంగా, అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అసైన్మెంట్, చుక్కల భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించామన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసాధారణ నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారని, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తామని మంత్రి పేర్కొన్నారు. తొలుత మనుబోలు బీసీ కాలనీలో నిర్మించిన సైడ్ కాలువలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీపీ వజ్రమ్మ వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి సర్పంచి పెద్దమ్మ హరి గోపాల్ రెడ్డి భాస్కర్ గౌడ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ఎడం మల్లికార్జున్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గుండాల ఆదినారాయణ ముంగర రవీంద్ర రెడ్డి నరేంద్ర తాసిల్దార్ శివ కృష్ణయ్య, ఎంపీడీవో ప్రసాద్ ,డిప్యూటీ తాహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి రీసర్వే తాహసిల్దార్ శివప్రసాద్, డిఈ చంద్రశేఖర్, ఏఈలు కార్తీక్, ఇరిగేషన్ ఏఈ రమణయ్య,మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ ధర్నా

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర జిల్లా ఐక్య ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు ధర్నా చేశారు ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడం తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రభుత్వ ఉద్యోగులతో ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటామని మాట ఇచ్చి తప్పని విమర్శించారు6 పాదయాత్రలో సకాలంలో డిఏలు పిఆర్సి సకాలంలో ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని అన్నారు డిమాండ్ చేశారు ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలైనా దాటిన పిఆర్సి డిఎ అలివేన్సులు చెల్లించలేదని అన్నారు పిఎఫ్ లోన్లు సరెండర్ లీవ్ ఇవ్వకుండా ఏపీజిఎల్ లోన్లు ఇవ్వడం లేదని అన్నారు ఉద్యోగస్తులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యుటిఎఫ్ సంఘ నాయకులు సాయంత్రం ఐదున్నర నుంచి ఏడు గంటల వరకు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సీతారాంపురం మండల నాయకులు ఉదయగిరి మండల నాయకులు రామకృష్ణ సుబ్బారెడ్డి పని అక్బర్ నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఉపాధ్యాయుల వినూత్న ధర్నా

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆత్మకూరు పట్టణంలో మూడు మండలాల యూటీఎఫ్కి ఉపాధ్యాయులు బుధవారం సాయంత్రం వినూత్న ధర్నా చేపట్టారు. పాఠశాలల్లో విధులు నిర్వహించిన అనంతరం ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్ పేట, మర్రిపాడు మండలాల ఉపాధ్యాయులు యూటీఎఫ్ కార్యాలయానికి బుధవారం సాయంత్రం చేరుకున్నారు. అక్కడ నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించి బీఎస్సార్ సెంటర్ వద్ద ఆరు గంటల సేపు ధర్నా నిర్వహించేందుకు రోడ్డు పక్కన కూర్చొని బైఠాయించారు. విద్యార్థులకు చదువు దెబ్బతినకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల అనంతరం తమ కోర్కెల సాధన కోసం ఇలా సాయంత్రం వేళ ధర్నా నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు తెలిపారు. వీరికి మద్దతుగా సీపీఎం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ పి శివప్రసాద్, ఎం గంగాధర్, మహిళ నాయకులు ఎస్వీ ప్రసూన, కవితారాణి, అనిత, వరప్రసాద్, సుధాకర్, సుబ్బయ్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ కేస్ డెటెక్షన్ సర్వే కార్యక్రమం ప్రారంభం

మాచవరం వైద్యాధికారిణి ఎస్డి జువేరియా భాను

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందు కూరు మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పలుకూరులో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి , కుష్టు నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ ఆదేశాల మేరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే కార్యక్రమం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్. డి. జువేరియా భాను బుధవారం ప్రారంభించారు.. ఈ సర్వేలో భాగంగా మొత్తం ముప్పై నాలుగు టీములను ఏర్పాటు చేసామని పేర్కొన్నారు.,ప్రతి ఒక్క ఆశా కార్యకర్త ఇంటింటికి వెళ్లి చర్మంపై స్పర్శ లేని మచ్చలను గుర్తించి కొత్త అనుమానితుల వివరాలను వెంటనే సంబంధిత సూపర్వైజర్లకు తెలియజేయాలని ఆమె ఆదేశించారు. . ఈ కార్యక్రమం డిసెంబర్ 27వ తేదీ నుంచి జనవరి నెల 12వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్యం. శ్రీనివాసరావు, ఏ ఎన్ ఎం , జే. గాయత్రి ఆశా కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహీధర రెడ్డిని కలసిన పిడికిటి శంకర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర రెడ్డిని వైసిపి సీనియర్ నాయకులు ప్రస్తుత జిల్లా ఐటి విభాగ సెక్రటరీ పిజిటి శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం మాకు సహాయ సహకారాలు అందిస్తూ మా ఉన్నత స్థితికి ఎప్పుడు చేయూత అందిస్తున్న ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాశం కొండయ్య బాలినేని అజయ్ ముసలయ్య ముప్పరాజు సుభాని ఏడుకొండలు ఏ వెంకటేశ్వర్లు నారాయణ ఖాధర్ భాష సుబ్బారావు బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఆత్మకూరు: మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గత కొద్ది రోజులుగా పలు సమస్యలపై ప్రభుత్వానికి అర్జీలు అందజేసినట్లు ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్ర మున్సిపల్ కార్మికుల సంఘం పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్నట్లు స్థానిక యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 15 తరువాత వరి నాట్లు వద్దు

అధిక ఎండలతో దిగుబడులు తగ్గే అవకాశం

విశాలాంధ్ర-జలదంకి : బోరు బావులు, బావులు ,చెరువుల కింద వరి పంటను సాగు చేసే రైతన్నలు జనవరి 15 లోపు వరి నాట్లు వేసుకోవాలని, ఆ తరువాత వరి నాట్లు వేయటం శ్రేయస్కరం కాదని వింజమూరు వ్యవసాయ సహాయ సంచాలకులు రామిరెడ్డి, జలదంకి మండల వ్యవసాయాధికారిణి శైలజ లు రైతన్నలకు సూచించారు. జనవరి 15 తర్వాత వరి నాట్లు వేయటం వలన వెన్నుతీసే దశలో అధిక ఉష్ణోగ్రతలు ఉండడంతో గింజ పోసు కోక గణనీయంగా దిగుబడులు తగ్గుతాయి అన్నారు. ఈ విష యాన్ని దృష్టిలో ఉంచుకొని జనవరి 15 తర్వాత నాట్లు వేసు కోవద్దని వారు రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్తుకు బాట విద్య :మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి : ప్రతి విద్యార్థికి విద్య భవిష్యత్తుకు బాట చూపుతోందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని అన్నారు ముఖ్యం గా అమ్మ ఒడి విద్యా దీవెన విద్యార్థులకు జగనన్న గోరుముద్ద అనే కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాల లో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా యూనిఫారం పుస్తకాలు బూట్లు బ్యాగులు పంపిణీ చేస్తుందని విద్యార్థులు అల్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు ధీటుగా ఆధునికరించేందుకు పాఠశాలలో మనబడి నాడు నేడు కార్యక్రమం ప్రవేశపెట్టిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు కాన్వెం ట్ విద్యార్థులకు మాత్రమే ఇంగ్లీష్ మీడియంలో విద్యను అభ్య సించే వారిని ఇప్పుడు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం విద్యను విద్యార్థులు అభ్యసిస్తున్నారన్నారు దాని ఫలితంగా మన రాష్ట్ర విద్యార్థులకు ఐక్యరాజ్యసమితిలో ప్రసం గించే అవకాశం దక్కిందన్నారు ప్రతి విద్యార్థి ఉన్న విద్యను అభ్య సించేందుకు ప్రభుత్వం ముందుచూపుతో విద్యార్థిని విద్యార్థులకు క్యాబ్లు పంపిణీ చేసిందని ఆయన అన్నారు ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రమశిక్షణ వినయ విధేయ కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేకపాటి అభినయ రెడ్డి గ్రామ పంచాయతీ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం జెడ్పి కోఆప్షన్ షేక్ గాజుల తాజుద్దీన్ మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి జిల్లా వక్త పొడి డైరెక్టర్ గడాల్చి యస్దాని బిట్ 1ఎంపిటిసి గొల్లపల్లి తిరు పతయ్య సికినాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఉదయగిరి గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు షేక్ ముర్తుజా హుస్సేన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మానుగుంట మహేందర్ రెడ్డికి అంగన్వాడీల వినతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు రిలే నిరాహార దీక్ష ముగిసిన తర్వాత శిబిరం నుండి ర్యాలీగా ఎమ్మెల్యే ఆఫీస్ వరకు ప్రదర్శన చేశారు. అక్కడ ఎమ్మెల్యేకి అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి తెలియజేయమని డిమాండ్స్‌లో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమ స్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాజెక్టు కమిటీ నాయకులు ఎస్.కె రహమతునిస, రాజేశ్వరి, ఎస్ సరస్వతి, ప్రభావతి , అనురాధ, ఉలవపాడు ప్రాజెక్టు నాయకులు లతారెడ్డి, మార్తమ్మ, ఇందిరా, రమాదేవి, పాల్గొన్నారు సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు ఎస్ఏ గౌస్ జీవీబీ కుమార్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని బిజెపి నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జగన్ సర్కారు విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ చార్జెస్ పేరుతో అధికంగా బిల్లులు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తుందని బీజేపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ మిడతల రమేష్ ఆరోపించారు బుధవారం విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడమ తిప్పను మాట తప్పను అని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి విద్యుత్ చార్జీల పెంపులో మాట తప్పారని మడమతిప్పరని ఘాటుగా విమర్శించారు. జగన్ సర్కార్ ప్రజలపై అనేక రూపాల్లో పన్నులు వేస్తోంది నెల్లూరు రూరల్ బిజెపి ఇం చార్జ్ మండల ఈశ్వరయ్య మాట్లాడుతూజగన్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటిగా ముందుకెళ్తూ విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని వేసిందని పాదయాత్ర సమయంలో వైకాపా అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు 5 ఏళ్లు పెంచబోమని చెప్పిన జగన్ దశలవారీగా విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని మండ్ల ఈశ్వరయ్య విమర్శించారు. ఇకనైనా పెంచిన విద్యుత్ చార్జీ లను తగ్గించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కొందరికి పథకాలు అందరిపై పన్నులు అని బిజెపి రాష్ట్ర కార్యదర్శికే రాజేశ్వరి అన్నారు. అలవి గాని హామీలతో అధికారంలోకివచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలపై ప్రేమ చూపించినట్లు కొందరికి కొన్ని ఉచిత పథకాలు ఇచ్చి అందరిపై మోయలేని భారాన్ని మోపుతోందని కందికట్ల రాజేశ్వరి ఆరోపించారు. ఏదో ఒక ఉచిత పథకం ఇచ్చి విద్యుత్ ఛార్జీలను సర్దుబాటు పేరుతో పాత బకాయిలను తాజాగా వస్తున్న బిల్లుల్లో కలిపి ప్రజలపై మోయలేని భారాన్ని జగన్ సర్కార్ వేస్తోందని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పి. సురేందర్ రెడ్డి. భరత్ కుమార్ యాదవ్. పొట్లూరు శ్రీనివాసులు. వై. రాజేష్. జి. విజయ్ కుమార్. అశోక్ కుమార్ నాయుడు, ఏకశిరిపనిరాజు. మొగరాల సురేష్. చిలకా ప్రవీణ్ కుమార్. మారం కృష్ణ. కరణం సుభాషిని. సృజనప్రవీణ. తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళన చేపట్టిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - కావలి : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటి ముందు అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కావలిలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి అనంతరం భారీ ర్యాలీగా ముసునూరు లోని ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎమ్మెల్యే ఇంటి వద్ద లేకపోవడంతో అక్కడ బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంగనవాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ కే రెహానా బేగం%ు% మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలను చెప్పుకోవాలని పిలుపునిచ్చారని ఆ భాగంలో ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చామని, ఆయన ఇంటిలో లేనందున సమస్యలను చెప్పుకోలేకపోయామని, 16 రోజులుగా అంగన్వాడీలు సెంటర్లను మూసివేసి ఆందోళన చేస్తూ ఉంటే ప్రభుత్వం నాలుగు సార్లుగా యూనియన్ నాయకులతో చర్చలు జరిపిందని, పాతపాటే మళ్ళీ పాడారని, సమస్యలను పరిష్కరించకపోవడం చాలా దారుణం అని అన్నారు. అక్కచెల్లెళ్ల పాలన అని చెప్పిన ముఖ్యమంత్రి, అక్కా చెల్లెళ్ళు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేస్తుంటే చెప్పిన మాట గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. నేను అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తానని తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ జీతం ఇస్తానని హామీ నిచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని ఇది ఏమి న్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి అక్కాచెల్లెళ్లు పడే ఇబ్బందులను ఇప్పటికైనా గుర్తుకు తెచ్చుకొని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి దృష్టికి అంగనవాడీల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పరిష్కారం అయ్యేంతవరకు తమ ఆందోళన ఇంకా కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, నాయకులు షేక్. అమీర్ బాష, సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణ మోహన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు రఘురావమ్మ, సుభాషిని, వజ్రమ్మ, సౌజన్య, రజిత, పెంచలమ్మ, హిమ బిందు, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ :కలెక్టర్ యం.హరి నారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యంహరి నారాయణన్విద్యాశాఖ అధికారు లను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో డిఇఒ, సమగ్ర శిక్ష ఏపీసి, డిప్యూటీ డిఇఓలతో కలెక్టర్ పాఠశాల విద్యలో అవుతున్న నాడు నేడు, ట్యాబుల పనితీరు, ఐఎఫ్‌పి డిజిటల్ స్క్రీన్స్, తరగతిగదిలో విద్యాబోధన తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష చేశారు. పదవ తరగతిలో సిలబస్ పూర్తి అయిన వెంటనే రివిజన్పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పదవ తరగతిలో సమ్మేటివ్ అసెస్మెంట్లో పాస్ మార్కులు పొందని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ క్లాసెస్ నిర్వహించాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు చేపట్టి జిల్లాను ముందంజలో నిలపాలని తెలిపారు. పాఠశాలలో చేపడుతున్న నాడు నేడు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయ డానికి చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలు వినియోగించే ట్యాబులు రిపేర్లు వస్తే వెంటనే చేయించాలన్నారు. ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేస్తున్న ఐ ఎఫ్ పి లు, డిజిటల్ టీవీల కోసం ఇంటర్నెట్ కనెక్షన్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎంఈఓలు, డిప్యూటీ డిఈఓలు పాఠశాలను ప్రతిరోజు తనిఖీ చేసి ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ గంగ భవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషా రాణి, నెల్లూరు డిప్యూటీ డిఈఓ లు ప్రసన్నలక్ష్మి, కావాలి డిప్యూటీ డి ఇ ఒ,నోడల్ అధికారి పాల్గొన్నారు.

క్రీడాకారులకు వసతుల కల్పన

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రాంగణంలో అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని డిఎల్ డిఓ వసుమతి తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మణ కుమార్తె కలిసి మం డలంలో పలు గ్రౌండ్లలో జరుగుతున్న ఆటల పోటీలను ఆమె బుధవారం పరిశీలించారు. మత్స్య కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులను కలిసి ఆమె క్రీడలు జరుగుతున్న తీరును అడిగి తెలుసు కున్నారు.అలాగే కనీస సౌకర్యాలను మైదానం వద్ద ఏర్పాటు చేయాలని క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బం దులు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హేమంత్ కుమార్ ,ముత్తుకూరు పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితరైతులను ఆదుకోలేని మంత్రి కాకాణి : టీడీపీ విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తోటపల్లి గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు,జనసేన నాయకులతోకలసి మండల తహశీల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను కార ణంగా తోటపల్లి గూడూరు మండలంలోని వారం రోజులుగా ఇబ్బంది పడ్డ ప్రజలను , నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2015 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఇదేవిధంగా తుఫాను వచ్చి రైతులు,పేద కుటుంబాలు వరదల్లో చిక్కుకొని నలిగిపోతే ఆరోజు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి, జరి గిన నష్టాన్ని అంచనా వేసి ఆ నివేదికను ఆనాటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా ఈ జిల్లాకు చేయవలసిన సహాయం గురించి వివరించారన్నారు. గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడు ధరల పెరుగుదలను బట్టి చూస్తే ఆరోజు కంటే రెండింతలు అనగా 4000 గాను 8000 రూపాయలు, 20 కేజీల బియ్యం గాను, 40 కేజీల బియ్యం, ప్రజలకు అందించాల్సిన ఉండగా వ్యవసాయ శాఖ మంత్రి అసలు ఎక్కడున్నాడో ప్రజలు కనబడకుండా పోయి నియోజకవర్గంలో వరద సహాయం చేసిన దాఖలాలు ఏమీ కనిపించడంలేదుఅనిఆయన విమర్శించారు.